RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 306 | గురువారం 23 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బత్తు లక్ష్మినారాయణ, | పేజీలు :6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,



కాళేశ్వరం కేసు..

## కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో

# భారీ ఊరట



కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం

విచారణ కమిషన్ చట్టంలోని నిబంధనలను ఘోష్ కమిషన్ పాటించలేదని కోర్టు స్పష్టీకరణ

కేసీఆర్, హరీశ్‌తో పాటు ఇద్దరు ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు తీర్పు

కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నా, నివేదిక ఆధారంగా చర్యలు చెల్లవని వ్యాఖ్య

## దావోస్, రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లోని ఎంవోయూలపై

# రేవంత్ రెడ్డి సమీక్ష

-కంపెనీలకు సౌకర్యాలు, భవిష్యత్తు అవసరాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచన

-ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సూచన -ప్రముఖ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న ముఖ్యమంత్రి

దావోస్, రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ రెండు సదస్సుల్లో జరిగిన ఎంవోయూలపై ఆయన బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ అంశాలు, ఫ్యూచర్ సిటీ, ఇతర ప్రాంతాల్లో సంస్థలకు కేటాయించాల్సిన భూమి వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడులు పెట్టే కంపెనీలకు సౌకర్యాలు, భవిష్యత్తు అవసరాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని డేటా సెంటర్లు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వంతో



ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించి, ప్రముఖ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా సంస్థలు రాష్ట్రంలో త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అన్నారు

## హైకోర్టు ఎవరికీ

# క్లీన్ చిట్ ఇవ్వలేదు

## ఉత్తమ్ కుమార్ రెడ్డి

పీసీ ఘోష్ కమిషన్ ను హైకోర్టు తప్పుబట్టలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి

మేడిగడ్డ సహా మూడు బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టంగా చెప్పిందని వ్యాఖ్య

కమిషన్ నియామకాన్ని కోర్టు సమర్థించిందన్న మంత్రి

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న కేసీఆర్, హరీశ్ రావు, కొందరు అధికారులపై తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ నేతలు క్లీన్ చిట్‌గా భావించడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు ఎక్కడా పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును తప్పుబట్టలేదని, దాని నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని మంత్రి గుర్తు చేశారు. మేడిగడ్డ సహా మూడు బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టంగా చెప్పిందని, ప్రాజెక్టులో



అవకతవకలు జరిగాయన్న వాస్తవంలో మార్పు లేదని తెలిపారు.

హైకోర్టు తీర్పుపై రేపు జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ప్రభుత్వం తన తదుపరి అడుగులను ప్రకటిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య..

# ఖర్గేకు ఈసీ నోటీసులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 'ఉగ్రవాది' అని వ్యాఖ్యానించారన్న ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా, రాజకీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



2

## పిఠాపురం వివాదంపై సీఎం చంద్రబాబు

# సీరియస్..

## వర్మ తీరుపై అసంతృప్తి!


2

కాకినాడ జిల్లా పిఠాపురంలో మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన నేతల మధ్య చెలరేగిన ప్రోటోకాల్ వివాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.



## హైకోర్టు తీర్పుతో తెలంగాణ ప్రజలు గెలిచారు

భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరని వ్యాఖ్య



RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
గురువారం 23 ఏప్రిల్ 2026

## కాళేశ్వరం కేసు.. కేసీఆర్, హరీశ్ రావులకు

# హైకోర్టులో భారీ ఊరట

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి టి. హరీశ్ రావుతో పాటు మరో ఇద్దరిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. విచారణ కమిషన్ చట్టం కింద నిర్దేశించిన సరైన ప్రక్రియను ఘోష్ కమిషన్ పాటించలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్ రావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ సీఎస్ ఎస్.కె. జోషి, ప్రస్తుత ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ వేర్వేరుగా రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ కమిషన్ చట్టంలోని సెక్షన్ 8బీ, 8సీ కింద తమకు తప్పనిసరిగా నోటీసులు జారీ చేయలేదని, తమ వాదనలు వినకుండానే కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత నివేదిక ఆధారంగా పిటిషనర్లపై చర్యలు తీసుకోవడానికి వీల్లేదని స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2016లో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకంగా గుర్తింపు పొందింది. ఈ ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ తన నివేదికను 2025 జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు కేసీఆర్, హరీశ్ రావు సహా అధికారులను బాధ్యులను చేస్తూ నివేదికలో పేర్కొంది. పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్ దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించగా, ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి, కమిషన్ తరఫున సీనియర్ కౌన్సిల్ ఎస్. నిరంజన్ రెడ్డి వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా నలుగురు పిటిషనర్లపై ఎలాంటి బలవంతపు చర్యలు ప్రారంభించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## హైకోర్టు తీర్పుతో తెలంగాణ ప్రజలు గెలిచారు

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనిపించేలా హైకోర్టు తీర్పు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఈ తీర్పు ద్వారా కూలింది కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలు అని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పుతో ఈరోజు గెలిచింది తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు అన్నారు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు తెలంగాణలో పారుతున్న ప్రతి నీటిబొట్టు కేసీఆర్ చేసిన కృషివల్లే వచ్చిందని అన్నారు. తెలంగాణ భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో అందరికీ అసలు విషయం తెలిసిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కచ్చితంగా వరప్రదాయిని అన్నారు. రూ. 94 వేల కోట్లు ఖర్చయితే రూ. 1 లక్ష కోట్లు అని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదని, మూడు బ్యారేజీలు అని తెలిపారు. కాంగ్రెస్ చేసిన కుట్రల వల్ల మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని ఆరోపించారు. రాష్ట్రంలో చెక్ డ్యాంలు బాంబులు పెట్టి పేలుస్తుంటే కేంద్రం ఏం చేస్తోందని ప్రశ్నించారు

## పిఠాపురం వివాదంపై సీఎం చంద్రబాబు సీరియస్..

ఫ్లెక్సీలో తన ఫొటో లేదన్న కారణంతో మొదలైన ఈ గొడవ, తోపులాట వరకు దారితీయడంపై ఆయన సీరియస్‌గా స్పందించారు. ఇలాంటి ఘటనలు కూటమికి నష్టం కలిగిస్తాయని, పునరావృతం కాకుండా చూడాలని పార్టీ నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

వివరాల్లోకి వెళితే... మంగళవారం పిఠాపురంలో జరిగిన 'పాడా' (పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) సమావేశం సందర్భంగా ఈ వివాదం రాజుకుంది. కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటో లేకపోవడంపై టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో జనసేన నేత పెండెం దొరబాబు కలుగజేసుకోవడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం మొదలై, తోపులాటకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కూటమి శ్రేణుల్లో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం తన దృష్టికి రావడంతో సీఎం చంద్రబాబు వెంటనే స్పందించినట్లు సమాచారం. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి, పిఠాపురం ఘటనపై ఆరా తీశారు. ముఖ్యంగా టీడీపీ నేత వర్మ ప్రవర్తించిన తీరును ఆయన తప్పుబట్టినట్టు తెలిసింది. ఫొటోలు, ప్రోటోకాల్ వంటి చిన్న విషయాల కోసం బహిరంగంగా ఘర్షణలకు దిగడం సరికాదని హితవు పలికినట్టు సమాచారం. ఏవైనా సమస్యలు, పొరపాట్లు ఉంటే వాటిని పార్టీ అధిష్ఠానం లేదా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకురావాలని, అంతేకానీ వీధుల్లో గొడవపడటం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో పార్టీల మధ్య అంతర్గత క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని చంద్రబాబు నొక్కిచెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ఎస్వీఎస్ఎన్ వర్మకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును ఆయన ఆదేశించారు. మరోవైపు ఈ ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య మాటల యుద్ధం మొదలైంది. దీంతో వివాదం మరింత ముదరకముందే దానికి ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఉద్దేశంతో అధిష్ఠానం రంగంలోకి దిగినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు..

### - ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ హెచ్చరిక

**రౌతులపూడి**

కాకినాడ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆదేశాల మేరకు రౌతులపూడిలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ బృందం క్వారీ లారీలపై తీవ్ర తనిఖీలు నిర్వహించింది. రవాణా నిబంధనలు పాటించకుండా నల్లారాయి, ఎర్రమట్టి తీసుకెళ్ళుతున్న 20 లారీలపై కేసులు నమోదు చేసి, సుమారు 50 వేల రూపాయల అపరాధ రుసుము




విధించారు. ఇకపై నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రెండోసారి ఉల్లంఘిస్తే లారీ పర్మిట్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి అని ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ తెలియచేసారు.

## ప్రధాని మోదీపై 'ఉగ్రవాది' వ్యాఖ్య..

# ఖర్గేకు ఈసీ నోటీసులు

బుధవారం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, నిర్మలా సీతారామన్, అర్జున్ రామ్ మేఘ్వాల్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్‌తో కూడిన ఉన్నత స్థాయి బీజేపీ ప్రతినిధి బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఖర్గే వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసింది. ప్రధానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు విషం చిమ్మే వ్యాఖ్యలు చేశారని, రాజకీయాల్లో హద్దులు మీరేవారికి ఒక హెచ్చరికగా నిలిచేలా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ప్రధానిపై ఖర్గే వాడిన భాష పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహంతో, విచారంతో ఉందని తెలిపారు. "ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని పిలవడం కేవలం ఒక వ్యాఖ్య కాదు, ఇది యావత్ దేశాన్ని అవమానించడమే. ఇలాంటి నీచమైన ప్రవర్తనను సహించలేం" అని ఆయన స్పష్టం చేశారు.

**వివాదం నేపథ్యం.. ఖర్గే వివరణ**

మంగళవారం చెన్నైలో జరిగిన ఒక మీడియా సమావేశంలో, ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఖర్గే ప్రధానిని ఉద్దేశించి 'ఉగ్రవాది' అనే పదాన్ని ఉపయోగించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే, తన వ్యాఖ్యలను తప్పుగా అన్వయించారని ఆయన తర్వాత వివరణ ఇచ్చారు.

"నేను మోదీని ఉగ్రవాది అని అనలేదు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, దర్యాప్తు సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను భయపెడుతున్నారనే ఉద్దేశంతో ఆ మాట అన్నాను" అని ఖర్గే స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో దేశంలో భయానక వాతావరణం నెలకొందని విమర్శించే క్రమంలోనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, ఖర్గే క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ రాజకీయాల స్థాయిని దిగజార్చుతోందని ఆరోపించారు.

## బ్రహ్మంగారిమఠం పీఠాధిపతిని సన్మానించిన టిడిపి మండల మాజీ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి..




**బ్రహ్మంగారిమఠం**

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 12వ నూతన పీఠాధిపతులను శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి బ్రహ్మంగారిమఠం మండలం టిడిపి మండల మాజీ అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి స్వామివారిని కలిసి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాబోయే మఠం మేనేజర్ ప్రసాద్ పీఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి వారి పాల్గొనడం జరిగింది...

## పాడేరు సిద్ధ మఠానికి కంబాల 10 లక్షల రూపాయలు భారీ విరాళం..

### సిద్ధ మఠం ట్రస్ట్ ప్రతినిధి, ( రిటైర్డ్ డిఐజీ) ఘట్టమనేని శ్రీనివాసుకి చెక్ అందజేత

**గోకవరం (**

సనాతన ధర్మ పరిరక్షణ కోసం అలుపెరగని కృషి చేస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏజెన్సీ ప్రాంతమైన. పాడేరులోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంమైన శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీ దయానిధి మహర్షి సిద్ధ మఠం అభివృద్ధికి కంబాల శ్రీనివాసరావు 10 లక్షల రూపాయలు భారీ విరాళాన్ని అందించారు. సిద్ధ మఠం అభివృద్ధికి సహకారం అందించాలని, ట్రస్ట్ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన ట్రస్ట్ అభివృద్ధి 10 లక్షలు రూపాయల విరాళం ప్రకటించారు. మంగళవారం రాత్రి సిద్ధ మఠం ట్రస్ట్ ప్రతినిధి, (రిటైర్డ్ డిఐజీ) ఘట్టమనేని శ్రీనివాసుకి 10 లక్షలు రూపాయలు విరాళం చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు సిద్ధ మఠం వంటి సేవా కేంద్రాలు ఎంతో అవసరం అన్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక విలువలను కాపాడటంలో మఠాలు చేస్తున్న కృషికి అండగా నిలవాలనే సంకల్పంతో, భగవాన్ శ్రీ దయానిధి మహర్షి ఆశీస్సులతో




పాడేరు ప్రాంతంలో ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని, ధర్మ పరిరక్షణ కోసం ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో కంబాల శ్రీనివాసరావు చేస్తున్న ధార్మిక కార్యక్రమాలు హిందూ సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తున్నాయని, పలువురు మఠం ప్రతినిధులు కొనియాడారు.

## నంద్యాల పట్టణంలో మే,-9వ తేదీ జరిగే దళిత క్రైస్తవుల గర్జన' పోస్టర్ విడుదల చేసిన నంద్యాల ఎంపీ-డాక్టర్ బైరెడ్డి శబరి

**పాములపాడు,**

నంద్యాల పట్టణంలోని, ఎంపీ కార్యాలయంలో మే 9వ తేదీ జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ దళిత క్రైస్తవుల గర్జన పోస్టర్ లను నంద్యాల ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి నాయకులు ఎనముల.రాజకుమార్, వేల్పుల విజయ్ కుమార్, కె.విశ్వనాథ్ బండి దేవాంతకుడు, విజయ్, తదితరులతో కలిసి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మే-9వ తేదీ జరిగే దళిత క్రైస్తవులు గర్జన, ఎస్పీజీ గ్రౌండ్ రైడర్ మెమోరియల్ హాల్ నందు నిర్వహించబోయే దళిత క్రైస్తవుల గర్జన పోస్టర్ ను విడుదల చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు దళిత క్రైస్తవుల మతస్వేచ్ఛ విషయంలో ఇచ్చిన తీర్పు నేపథ్యంలో నిర్వహించబోతున్న ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, క్రైస్తవ మతపెద్దలు హాజరవుతున్నట్లు నిర్వాహకులు ఏనముల.రాజ్ కుమార్, వేల్పుల విజయ్ కుమార్, కేడెము విశ్వనాథ్, బండి దేవాంతకుడు, తదితర నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా నంద్యాల ఎంపీ-డాక్టర్ బైరెడ్డి శబరి, కర్నూలు ఎంపీ- బస్తిపాటి నాగరాజు, రాష్ట్ర మంత్రులు బీసీ.జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ. ఫరూఖ్,




టీజీ.భరత్, పద్మశ్రీ మందకృష్ణమాదిగ, తెలంగాణ ఎమ్మెల్సీ, విప్ అద్దంకి దయాకర్, క్రైస్తవ మత పెద్దలు కర్నూలు డయాసిస్ బిషప్(ఆర్సీఎం) గోరంట్ల జ్వాన్నేష్, సీఎస్ఐ నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్నరావు, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, మాజీ ఎంపీ- జీవీ.హర్షకుమార్, నందికొట్కూరు మాజీ శాసనసభ్యులు తోగూరు.ఆర్థర్, ఏపీ ఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర. డైరెక్టర్ & న్యాయవాది జీ.నాగముని, ఏబీఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.జయకాంత్ క్రిస్టియన్, క్రిస్టియన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్య, జాతీయ దళిత క్రిస్టియన్ నాయకులు నీలం సామేలు మోజెస్ తదితరులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, ప్రకాశం, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో దళిత క్రైస్తవులు హాజరవుతున్నారని తెలిపారు

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విధానం వర్ధిల్లాలి

## మార్క్సిస్టుమహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 156 వ.జయంతి,సీపీఐ .ఎంఎల్.పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవం

ఎమ్మిగనూరు ఏప్రిల్ 22
సీపీఐ.ఎంఎల్.న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజుఐ.ఎఫ్.టీయూ జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్. బాలరాజు అధ్యక్షతన కామ్రేడ్ లెనిన్ 156 జయంతిని పురస్కరించుకుని సీపీఐ(ఎంఎల్)పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.బుధువారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం నందు లెనిన్ 156వ జయంతి నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ(ఎంఎల్)పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.నాగరాజు మాట్లాడుతు కామ్రేడ్ లెనిన్ జయంతిని వేడుకలను అందరూ చెయ్యాలని,156 సంవత్సరాల క్రితం, 1870, ఏప్రిల్ 22న రష్యాలోని సింబిర్స్కో లెనిన్ జన్మించారు అని తెలిపారు.ఎన్ని తరాలు మారినా, మరెన్ని వక్ర భాష్యాలు, సిద్ధాంతాలు ఉద్భవించినాప్రపంచగమనాన్ని మార్చిన వ్యక్తులను ఎవ్వరూ విస్మరించలేరు అన్నారు. మానవజాతి మనుగడ కొనసాగినంత వరకూ, దోపిడీ, పీడనలు తొలగిపోయి, ఎటువంటి వివక్షకూ తావులేని సమసమాజం ఆవిష్కృతం అయ్యేవరకు లెనిన్ అనే మూడక్షరాలు యావత్ సమాజాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయి అన్నారు. నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పథకాల పేరుతో మభ్యపెడుతున్నాయని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను, గిరిజనులను అడవి నుండి గెంటి వేయడం దారుణమని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విస్మరించి,మనువాదా భావజాలాన్ని చాప కింద నీరులా అమలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.దున్నేవానికే భూమి దక్కాలని నూతనప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలని లెనిన్ జయంతి రోజున సీపీఐ (ఎం.ఎల్ ) పార్టీ 57




ఆవిర్భావ ధీనోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు.మార్క్సిజం లేనినిజం మావో ఆలోచన వెలుగులో పని చెయ్యాలన్నారు. ఆధునిక సరికొత్త రివిజినిజానికి వ్యతిరేకంగా పోరాడాలని , పార్టీ శ్రేణులకు, ముఖ్య నాయకత్వానికి, కేడర్కు, ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న ,జిల్లా నాయకులు ఎల్లప్ప,ఐ. ఎఫ్.టి.యు నాయకులు ఎస్.బాబు,నరసింహులు,యోహాను,హుస్సేన్,రాముల ు,ఉపేంద్ర,వీరయ్య, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీపై అనూక్షిత వ్యాఖ్యానాలు చేసిన కర్గే చిత్రపటం దహనం చేసిన బిజెపి నాయకులు

పత్తికొండ
పత్తికొండ:ఈరోజు పత్తికొండ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు కరణం నరేష్ గారి నాయకత్వంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మన దేశ గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారిపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, పత్తికొండలోని నాలుగు స్తంభాలు వద్ద ఖర్గే గారి చిత్రపటాన్ని దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధి బ్రహ్మయ్య మాట్లాడుతూదేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం అత్యంత దురదృష్టకరం మరియు ఖండనీయమని తెలిపారు.
ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను అవమానించే చర్యలని అన్నారు.
కాంగ్రెస్ పార్టీ వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీ ఎప్పటికప్పుడు దేశ గౌరవాన్ని కాపాడటానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యుడు డాక్టర్ రామ్మోహన్. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్ నాయుడు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ నాగేష్ , మండల ప్రధాన



కార్యదర్శి మాలేకర్ వీరేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రవీంద్ర, పందుకోన గోపాల్, ఓబిసి మండల ప్రధాన కార్యదర్శి భగవాన్ రావు, గోరంట్ల కరణం చంద్రన్న మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు..
## - ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ హెచ్చరిక

రౌతులపూడి
కాకినాడ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆదేశాల మేరకు రౌతులపూడిలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ బృందం క్వారీ లారీలపై తీవ్ర తనిఖీలు నిర్వహించింది.రవాణా నిబంధనలు పాటించకుండా నల్లారాయి, ఎర్రమట్టి తీసుకెళ్ళుతున్న 20 లారీలపై కేసులు నమోదు చేసి, సుమారు 50 వేల రూపాయల అపరాధ రుసుము విధించారు.ఇకపై నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రెండోసారి ఉల్లంఘిస్తే లారీ పర్మిట్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి అని ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ తెలియచేసారు.

## బ్రహ్మంగారిమఠం పీఠాధిపతిని సన్మానించిన టిడిపి మండల మాజీ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి..

బ్రహ్మంగారిమఠం
కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 12వ నూతన పీఠాధిపతులను శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి బ్రహ్మంగారిమఠం మండలం టిడిపి మండల మాజీ అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి స్వామివారిని కలిసి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాబోయే మఠం మేనేజర్ ప్రసాద్ పీఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి వారి పాల్గొనడం జరిగింది...

## పాడేరు సిద్ధ మఠానికి కంబాల 10 లక్షల రూపాయలు భారీ విరాళం..

### సిద్ధ మఠం ట్రస్ట్ ప్రతినిధి, ( రిటైర్డ్ డిఐజీ) ఘట్టమనేని శ్రీనివాసుకి చెక్ అందజేత

గోకవరం (
సనాతన ధర్మ పరిరక్షణ కోసం అలుపెరగని కృషి చేస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏజెన్సీ ప్రాంతమైన. పాడేరులోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంమైన శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీ దయానిధి మహర్షి సిద్ధ మఠం అభివృద్ధికి కంబాల శ్రీనివాసరావు 10 లక్షల రూపాయలు భారీ విరాళాన్ని అందించారు. సిద్ధ మఠం అభివృద్ధికి సహకారం అందించాలని, ట్రస్ట్ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన ట్రస్ట్ అభివృద్ధి 10 లక్షలు రూపాయల విరాళం ప్రకటించారు. మంగళవారం రాత్రి సిద్ధ మఠం ట్రస్ట్ ప్రతినిధి, (రిటైర్డ్ డిఐజీ) ఘట్టమనేని శ్రీనివాసుకి 10 లక్షలు రూపాయలు విరాళం చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు సిద్ధ మఠం వంటి సేవా కేంద్రాలు ఎంతో అవసరం అన్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక విలువలను కాపాడటంలో మఠాలు చేస్తున్న కృషికి అండగా నిలవాలనే సంకల్పంతో, భగవాన్ శ్రీ దయానిధి మహర్షి ఆశీస్సులతో పాడేరు ప్రాంతంలో ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని, ధర్మ పరిరక్షణ కోసం ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో కంబాల శ్రీనివాసరావు చేస్తున్న ధార్మిక కార్యక్రమాలు హిందూ సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తున్నాయని, పలువురు మఠం ప్రతినిధులు కొనియాడారు.

## నేటి నుంచి నూతన కోర్టు భవనంలో విధులు ప్రారంభం::-

### పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి ఎం రోషిని

పాతపట్నం
పాతపట్నంలో నూతన కోర్టు భవనంలో కోర్టు విధులు యధాతధంగా గురువారం నుంచి ప్రారంభమవుతాయని
ఎం.రోషిని సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ పాతపట్నం వారు రేపటి నుంచి కోర్టు విధులు వై టి సి బిల్డింగ్ వద్ద గల కరెంట్ ఆఫీస్ దగ్గర విధులను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కావున మండల ప్రజలు, కక్షిదారులు, న్యాయవాదులు గమనించి వినియోగించుకోవాలని జడ్జి ఎం రోషిని తెలిపారు



## ఘనంగా ప్రపంచ ఉద్యమ సింహం కా, వ్లాదిమర్ లెనిన్ 156 వ జయంతి వేడుకలు

కోడుమూరు
కోడుమూరులో బుధవారం సిపిఐ పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో లెనిన్156 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక హమాలీ యూనియన్ కార్యాలయంలో కా లెనిన్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి రాజు, పట్టణ కార్యదర్శి శేషుకుమార్, హమాలీ సంఘం కార్యదర్శి విశ్వనాథ్ లు మాట్లాడుతూ జార్ చక్రవర్తుల సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యు యస్ యస్ ఆర్ ని ఏర్పాటు చేసి కార్మిక, శ్రామిక శక్తిని ఏకం చేసి ముందుకు నడిపిన చరిత్ర లెనిన్ గారిదే అని వారు కొనియాడారు. అక్కడి నుండే ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ పార్టీ విస్తరించిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగరాజు, కృష్ణ, వెంకటరాముడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగేష్,రామాంజి, రంగడు, జయరాముడు, హమాలీ సంఘం నాయకులు శ్రీను, విజయ్, డాము, శంకర్, మణి, తదితరులు పాల్గొన్నారు.



# రీసర్వేగ్రామసభ.అవగాహన ర్యాలీ







ఎమ్మిగనూరు ఏప్రిల్ 22
మండలకేంద్రంయైన నందవరం గ్రామపంచాయతి అవరణలో తహసీల్దారు అధ్యక్షతన ఏర్పాటుచేసిన రీసర్వే మరియు అవగాహన ర్యాలీ కార్యక్రమానికి హాజరైన బిజెపి నాయకులు, బిజెపి జిల్లా అదికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ . ఈ సందర్బంగా మాట్లాడుచూ గత వైఎస్సార్ ప్రభుత్వం రిసర్వే పేరుతో రైతులను నట్టేటముంచి కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని నాశనం చేసిందని అన్నారు,ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముక్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడు రైతులకు పెద్దపీటవేసి రైతే రాజు అనే లక్ష్యంతో అన్నివిధలుగారాతులనుఆదుకొంటున్నారని కొనియాడారు. ఈ రీసర్వే విషయంలొ అన్నివిధాలుగా అదికారులకుసహకరించాలని రైతులను కోరారు. అనంతరం నందవరం బస్టాండ్ నుండి తహశీల్దార్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిప్యుటీ తహసీల్దార్, వీఆర్వో లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## నాగలదిన్నె గ్రామ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
## -ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు ఏప్రిల్ 22
ఎమ్మిగనూరు నియోజకవర్గ నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో నిర్వహించిన గ్రామదేవతల దేవర కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ మారెమ్మ గుడి, బస్టాండ్ సమీపంలోని పెద్దమ్మ గుడి, బీసీ కాలనీ చిన్నమ్మ అవ్వ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలోని టీడీపీ నాయకులు మరియు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, దేవర శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా శ్రీనివాస రెడ్డి నివాసంలో భోజనం చేశారు. అలాగే టీడీపీ కార్యకర్తలు శేషాద్రి తిమ్మప్ప, జూనియర్ డాక్టర్ ఈరన్న, మీసాల మల్లేష్, గ్రామ అధ్యక్షుడు డాక్టర్ ఈరన్న, యూనిట్ కన్వీనర్ కిషోర్, బూత్ కన్వీనర్లు మంగలి ఉరుకుందు, శాంతిరాజు, బోటు వీరేష్ వారి ఇళ్లకు వెళ్లి, శుభాకాంక్షలు తెలిపారు.శ్రీఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ రోడ్డు లో ఉన్న భారత్ సీడ్స్ 1031.రకాల 400 ప్యాకెట్లు సీజ్

### -ఎమ్మిగనూరుమండల వ్యవసాయ అధికారి ఎం. శివ శంకర్..!







ఎమ్మిగనూరు ఏప్రిల్ 22
తనిఖీ చేసి, ఎమ్మిగనూరు నందు కో మార్కెటింగ్ పర్మిషన్ లేని కృషిదాన్ సీడ్స్ కంపెనీకి చెందిన రత్న గోల్డ్ మరియు 1031 రకాలను 400 ప్యాకెట్లు సీజ్ చేసి, 6ఏ కేసు నమోదు చేయడమైనది. ఎమ్మిగనూరు, ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న భారత్ సీడ్స్ నందు సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా విత్తనాలను తనిఖీ నిమిత్తం సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి మండల వ్యవసాయ అధికారి శివశంకర్ విత్తన దుకాణంలో ప్రత్తి విత్తనాలను పరిశీలించగా విత్తనాలకు సంబంధించి కో మార్కెటింగ్ లైసెన్సు లైసెన్సు అనుమతులు లేకుండా మరియు బిజినెస్ చేస్తున్నందుకు గాను విత్తనాలను సీజ్ చేయడం జరిగినది దీని ఖరీదు రూ. 3,60,400-00 మొత్తం 400 ప్యాకెట్లు రెండు రకాల విత్తనాలను రత్న గోల్డ్ మరియు 1031 ఈ రెండు రకాలకు కో మార్కెటింగ్ లైసెన్స్ ప్రభుత్వం ఇవ్వనందన మీటింగ్ మొత్తం 400 ప్యాకెట్లు సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేయడమైనది.మరియు బిస్మిల్లా హైబ్రిడ్ సీడ్స్ తనిఖీ చేయగా సీడ్ లైసెన్స్ ఎక్స్పైర్ అయిన తర్వాత కూడా విత్తనాల బిజినెస్ చేయడం కారణంగా మొక్కజొన్న మరియు విత్తనాలను , మిరప విత్తనాలు 129 ప్యాకెట్లు సీజ్ చేయడమైనది విలువ రూ .137616/- మరియు 6ఏ కేసు చేయడమైనది.ఎమ్. శివ శంకర్.మండల వ్యవసాయ అధికారి ఎమ్మిగనూరు

## నేడు రాష్ట్రవ్యాప్తంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు

### -ఏపీ సగర రాష్ట్ర డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్....

పత్తికొండ
పత్తికొండ:రాష్ట్ర వ్యాప్తంగా గురువారం శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్ తెలిపారు. బుధవారం పత్తికొండ పట్టణంలోని ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ మరియు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి లను శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలకు రావాలని డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్, పత్తికొండ సగర ఉప్పర సంఘం సభ్యులతో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భువి నుండి దివికి గంగను తీసుకువచ్చిన మహర్షి శ్రీ భగీరథ మహర్షి అని, అలాంటి గొప్ప మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని సగరులు ఉప్పరులు ఏకమై శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఉప్పర సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్. యు.వెంకటేశ్వర్లు, యు.బాలప్ప, గౌరవ అధ్యక్షులు టీచర్ నరసింహమూర్తి, ట్రెజరర్ నరసింహమూర్తి, సభ్యులు తిమ్మప్ప, రవి, నాగరాజు, హరీష్, ప్రసాద్, నాగేష్, వీరాంజనేయులు, పెద్దయ్య, తిమ్మప్ప, నాగేష్, నాగరాజు, మల్లి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



హైద్రాబాద్ ఎస్టేట్
గురువారం 23 ఏప్రిల్ 2026

# పట్టణ ప్రజలకు ఈ వేసవిలో పుష్కలంగా కృష్ణ జలాలు

## -.....రేపల్లె మున్సిపల్ డీఈ మధుసూదన్‌రావు







రేపల్లె

రేపల్లె పట్టణ ప్రజలకు ఈ వేసవిలో తాగునీటి కొరత లేకుండా పుష్కలంగా కృష్ణ జలాలు సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ డీఈ మధుసూదన్‌రావు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.పట్టణంలోని ఎస్ఎస్ ట్యాంకులో ప్రస్తుతం 450 మిలియన్ లీటర్ల నీటి నిల్వ అందుబాటులో ఉందని, ఇది వేసవి కాలానికి సరిపడే విధంగా ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తామని తెలిపారు. తాగునీటి నాణ్యతను మెరుగుపరచేందుకు సుమారు కోటి రూపాయల వ్యయంతో చంద్రమౌళి పార్క్ నుండి పెద్ద పోస్ట్ ఆఫీస్ వరకు హెచ్‌డిపిఇ పైపుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.ప్రస్తుతం రేపల్లె పట్టణంలో 6,183 గృహాలకు వ్యక్తిగత నీటి కుళాయి కనెక్షన్లు ఉన్నాయని, అదనంగా ప్రజల అవసరార్థం 125 పబ్లిక్ ట్యాపులు, 450 పట్టణములో బోర్ పంపులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం కలిగితే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటికి తగినంత తాగునీరు అందేలా చర్యలు కొనసాగిస్తున్నామని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు.

# భవనాలను కోల్పోయిన యజమానులకు అందని నష్టపరిహారం....

## -టిడిఆర్ బాండ్ల కోసం నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూపులు

## - ఒక కోటి 91 లక్షల రూపాయలు నష్టం నిర్ధారణ



రేపల్లె

రహదారుల అభివృద్ధి వ్యవహారంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేపల్లెలో భవనాలను కోల్పోయిన సుమారు 97 మంది లబ్ధిదారులకు నాలుగు సంవత్సరాలు అవుతున్న నేటి వరకు నష్టపరిహారం అందకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు సుమారు ఒక కోటి 91 లక్షల రూపాయలు నష్టపరిహారం గా భవనాలు కోల్పోయిన యజమానులకు టిడిఆర్ బాండ్ల రూపంలో నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది.. అవసరాలు తీర్చిన భవన యజమానులు. కాళ్లు అరిగేలా సంబంధిత ఆర్ అండ్ బి శాఖ మున్సిపల్ రెవెన్యూ ఆర్డీవో కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న నేటి వరకు నష్టపరిహార బాండ్లు అందడం లేదు.. కూటమి ప్రభుత్వం నిర్వహించిన వందరోజుల సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అన గాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్ళగా సమస్యను పరిష్కరిస్తామని చెప్పి హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన నేటి వరకు భూ యజమానుల సమస్య పరిష్కారం కాలేదు ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయాల్లో ఆర్టీవో కార్యాలయాల్లో కలెక్టర్ కార్యాలయాలు జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సంబంధిత భవనాలు కోల్పోయిన యజమానులు అర్జీలు ఇస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు రేపల్లె పట్నంలోని మూడు నాలుగు ఐదు వార్డు అరవపల్లి రహదారి విస్తరణ కోసం గత వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని యజమానులు అంగీకరించి విస్తరణకు సహకరించారు అయితే విస్తరణలో భాగంగా రహదారి వెడల్పు రోడ్డు మార్జిన్ సైడ్ కాలువలు డివైడర్లు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశారు నాలుగు సంవత్సరాలు అయినా నేటి వరకు భూ యజమానులకు టిడిఆర్ బాండ్ రాకపోవడంతో వారు ఆర్థికంగా మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు నష్టపరిహారం చెల్లించలేని పరిస్థితుల్లో సంబంధిత భవనాలు కోల్పోయిన యజమానులకు టిడిఆర్ బాండ్లు రూపంలో చెల్లిస్తే చాలా ప్రయోజనం గా ఉంటుంది సంవత్సరాలు గడుస్తున్నా నష్టపరిహారం చెల్లించకుండా బాండ్లు అందజేయకపోవడంతో సంబంధిత భవన యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

రేపల్లె

రేపల్లె రూరల్ మండలం గుడ్డికాయలంక గ్రామంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన పేరం ఆదిశేషా రావుకు చెందిన ఇంట్లో బుధవారం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది మంటలు వేగంగా వ్యాపించడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయింది భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో స్థానికులు తీవ్ర భయాందోళన గురి అయ్యారు వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన జరిగిన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు





# సమస్యలతో సతమతమవుతున్న మున్సిపల్ 18 వ వార్డు ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు

## - అధికారులు స్పందించరా!!

రేపల్లె

రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులో నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పాటు అయిన నాటి జగనన్న కాలనీ నేడు ఎన్టీఆర్ నగర్ కాలనీ పేరుతో ఏర్పడినప్పటికీ కాలనీలో గృహ యజమానులు పడుతున్న అవస్థలు అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు కాలనీలో మౌలిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నామని సరైన రోడ్డు సౌకర్యం లేక లైట్లు వెలగకపోవడం సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఇళ్ల వద్ద వాడుకున్న నీరు వాకిట్లో ముందు నే నిలిచిపోయి ఉండటంతో దోమలు పెరిగిపోయి రోగాల పాలవుతున్నామని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావుకు వినతిపత్రం ద్వారా తెలియజేశారు కాలనీలో రోడ్డు సౌకర్యం మంచినీరు మురుగునీరు వీధిలైట్లు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు

# ప్రపంచ మలేరియాదినోత్సవ అవగాహన ర్యాలీ బ్యానర్ ఆవిష్కరణ.




తెనాలి :

ఈనెల 25 వ తేదీన జరుగనున్న ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ బ్యానర్ ( ప్రకటన పత్రం) ను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జాగారపు రామఅప్పలనాయుడు ఆవిష్కరించగా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మొవ్వ ఏసుబాబు గోడప్రతులు , కరపత్రములను ఆవిష్కరించారు .ఈసందర్భంగా ఈనెల 25వ తేదీ జరగనున్న ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీనీ తెనాలి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం 2008 నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా జరుగుతుందని దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం మలేరియా పట్ల ప్రజలలో అవగాహన మరియు మలేరియా నిర్మూలన అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ , పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి , మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు, మైలా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లెలో యాంటీ లార్వా స్ప్రే

రేపల్లె



రేపల్లి పట్టణంలో దోమల నివారణ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి ఇందులో భాగంగా 1 28 వార్డుల్లోని మురుగు కాలువలలో మున్సిపల్ సిబ్బంది యాంటీ లార్వా మందును పిచికారి చేశారు ఇకపై రోజు నాలుగు ఐదు వార్డులలో ఇది ద్రావణాన్ని స్ప్రే చేశారు ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి రమాదేవి నాలుగవ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు..కాల్వలలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు వేయవద్దని మునిసిపల్ కమిషనర్ సాంబశివరావు ప్రజలను కోరారు పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు



# చట్టాల పట్ల అవగాహన కల్పించిన పారా లీగల్ వాలంటీర్లు

రేపల్లె

రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు రేపల్లె మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పట్నంలోని రెండవ వార్డు గూని వారి పాలెం నందు చట్టాలు పట్ల అవగాహన గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది బుధవారం నాడు జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో మండల పారా లీగల్ వాలంటీర్ లు చెన్ను నాగమల్లేశ్వరరావు ఆర్ శ్రీనివాసరావు లు మోటారు వాహనాలు సంబంధిత చట్టాలపై అమలు జరుగుతున్న సెక్షన్లు గురించి అవగాహన కల్పిస్తూ మాట్లాడారు మారిన చట్టాలకు అనుగుణంగా ప్రజలు వాటి గురించి తెలుసుకొని న్యాయం పొందాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కేశన గోవింద బొందలపాటి ప్రవీణ్ వీరంకి గణేష్ కేశన అజయ్ లచ్చి సాంబయ్య వీరంకి సాంబశివరావు మోర్ల పాములు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొని చట్టాల పట్ల అవగాహన కల్పించినందుకు పారా లీగల్ వాలంటీర్లకు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు

# ఏఐటీయూసీ18వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## - ఏఐటీయూసీ నాయకుల పిలుపు.



రేపల్లె

ఏఐటియుసి 18వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రేపల్లె పట్టణ నాయకులు గురువారం స్థానిక వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభలు 2026 ఈనెల 26, 27, 28 తేదీలో తిరుపతి 26-4-2026 మధ్యాహ్నం 3గంటలకు
ప్రదర్శన (అలిపిరి బస్టాండ్ ఎదుటగా చింతలచేను మైదానం నుండి)సాయంత్రం 4 గంటలకు ఇందిరా మైదానంలో బహిరంగ సభ జరుగుతోందని, సభా సభాధ్యక్షులు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు కా. రావెల్లి రవీంద్రనాథ్,ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కా. అమర్‌నాథ్ కోర్ , వక్తలుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కా. గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐటియుసి జాతీయ కార్యదర్శి కా. జె. ఓబులేసు, ఏఐటీయూసీ జాతీయ ఉపాధ్యక్షులుకా. డి. అదినారాయణ, ఆహ్వాన సంఘ అధ్యక్షులు కా. పి. హరినాథరెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కా. ఏస్. వెంకటసుబ్బయ్య, తిరుపతి జిల్లా సిపిఐ కార్యదర్శి కా. పి. మురళి,
వందన సమర్పణ ఏఐటీయూసీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శికా. రాజారత్నం, తదితరులు సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ఏఐటియుసి బాపట్ల జిల్లా కౌన్సిల్ మెంబర్ సింగం వాణిశ్రీ, ఏఐటియుసి రేపల్లె అర్బన్ మరియు మండల కార్యదర్శి కన్నెగంటి రమేష్ బాబు, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా కౌన్సిల్ మెంబర్ శివయ్య మేస్త్రీ, ఏఐటియుసి బాపట్ల జిల్లా కౌన్సిల్ మెంబర్ బెజ్జం ముఖర్జీ,జిల్లా కౌన్సిల్ మెంబర్ కోన శ్రీనివాసరావు, రేపల్లె మున్సిపల్ వర్కర్స్ ప్రెసిడెంట్ శ్రీరామ్ శెట్టి శ్రీను, రింగ్ రోడ్డు ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, అంకమ్మ చెట్టు ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు ఏఐటియుసి నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కర్లపాలెం టీటీడీ ధార్మిక కార్యక్రమాలు: శ్రీరాముడు మనకు ఆదర్శం:

## -ధర్మ ప్రచారక్ జంజనం హేమ శంకరరావు:-




బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్లపాలెం గ్రామంలో శ్రీ రామాలయంలో నాలుగు రోజుల కార్యక్రమాలు మంగళవారం నుండి శుక్రవారం వరకు కార్యక్రమాలు భజన సంకీర్తనలు ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించటం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయని రామాయణం శ్రీరాముడు మనకి ఆదర్శమని అందుకే గ్రామ గ్రామాన రామాలయాలు నిర్మాణం చేసుకున్నామని రాములు లోని లక్షణాలు భక్తుల అలవర్చుకోవాలన్నారు ఏకపత్రి వ్రతం ఇచ్చిన మాట తప్పకుండా ఉండటం తన నమ్ముకున్న వారిని మేలుకోరటం తల్లి తండ్రి మాట జవదాటకుండా ఉండటం కార్యదీక్ష తదితర విషయాలు అలవర్చుకోవాలని రామాయణంలోని విశేషాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాములవారికి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీటీడీ సేవా సభ్యులు పొన్నపల్లి సత్యనారాయణ,నందిపాటి శివనాగమల్లేశ్వరావు, చేబ్రోలు విజయ, ఉప్పె నరసింహారావు రాజ్యలక్ష్మి,మరియు భక్తులు పాల్గొన్నారు

# సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మరమ్మతులపై కలెక్టర్ దృష్టి

## -వేసవి సెలవుల్లో పనుల పూర్తి లక్ష్యం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 22:-
రంగారెడ్డి జిల్లా: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కింద నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా హాస్టళ్లు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చిన్నపాటి మరమ్మతుల కార్యక్రమం మూడో రోజు విజయవంతంగా కొనసాగింది. జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు రెసిడెన్షియల్ పాఠశాలల్లో అధికారులు తనిఖీలు నిర్వహించి, భవనాల పరిస్థితి, పారిశుధ్యం, నీటి సరఫరా, విద్యుత్ పరికరాలు, వంటగది, టాయిలెట్లు, స్నానాల గదులు తదితర ప్రాథమిక సౌకర్యాలకు సంబంధించిన మరమ్మతుల అవసరాలను గుర్తించారు.
గుర్తించిన పనులను నమోదు చేసి ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించారు. ప్రభుత్వ భవనాలకు సంబంధించిన అంచనాలు సిద్ధం చేసి ఆమోదం కోసం పంపించగా, ఈ పనులను వేసవి సెలవుల్లో చేపట్టనున్నారు. ప్రైవేట్ భవనాల్లో ఉన్న హాస్టళ్ల విషయంలో 24-04-2026 నుంచి అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు భవన యజమానులతో సమన్వయం చేసుకోవాలని సూచనలు జారీ చేశారు. విద్యార్థుల విద్యకు అంతరాయం కలగకుండా అన్ని పనులను వేసవి సెలవుల్లోనే పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొందించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె. శ్రీనివాస్‌తో కలిసి మహేశ్వరం మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
కలెక్టర్ మాట్లాడుతూ, సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా వసతి గృహాల్లోని సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని, అద్దె భవనాల్లో ఉన్న హాస్టళ్లలో కూడా మరమ్మతులు గుర్తించి నివేదికలు సమర్పించాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రెగ్యులర్ మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. వేసవి సెలవుల్లో చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల వంటగది, మెస్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ఎంసెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అందిస్తున్న కోచింగ్‌పై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ఎదగాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ అధికారి కేషు రామ్, తహశీల్దార్, పాఠశాల ప్రిన్సిపాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని రాష్ట్ర గవర్నర్ కు విజ్ఞప్తి




హైదరాబాద్, ఏప్రిల్ 22: గో మాతను జాతీయ ప్రాణిగా ప్రకటించి సంరక్షించాలని కాచిగూడకు చెందిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాఫ్ శుక్లాను రాజ్ భవన్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్, గోవత్స ఫౌండేషన్ ల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఫౌండేషన్ ప్రతినిధులు రిథేష్ జాగీర్దార్, తరుణ్ మెహతా, నరేష్ పరేఖ్, మురళీ మనోహర్ పాలోడ్, బద్రివిశాల్ లోయా తదితరులు గవర్నర్ కు వివరించారు. గోవత్స ఫౌండేషన్ ద్వారా గడిచిన 14 సంవత్సరాలలో 22 గోశాలలకు దాదాపు రూ. 19 కోట్ల పశుగ్రాసాన్ని విరాళంగా అందించామని వారు తెలిపారు. అనంతరం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతిమను గవర్నర్ కు అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. గోవుల సంరక్షణ కోసం చేపడుతున్న సేవలు అభినందనీయమని గవర్నర్ శివ్ ప్రతాఫ్ శుక్లా అన్నారు.

# జిల్లాలో రహదారి భద్రతపై సమీక్ష సమావేశం




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 22:-
బుధవారం కలెక్టరేట్ మినీ హాల్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ (ఞ=ాజ) సమావేశం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న రహదారి ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు చేపడుతున్న చర్యలు, భద్రతా ప్రమాణాలు, యంత్రాంగం పనితీరుపై సమగ్రంగా సమీక్ష జరిగింది. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని, రహదారి భద్రతకు సంబంధించిన సమస్యలు, సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ముఖ్యంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల గుర్తింపు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, రోడ్ల మరమ్మత్తులు వంటి అంశాలపై చర్చ జరిగింది. అధికారులు లేవనెత్తిన సూచనలు, అభిప్రాయాలను సమగ్రంగా నమోదు చేయాలని రోడ్స్ అండ్ బిల్డింగ్స్ (=&దీ) శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్లకు సూచనలు ఇచ్చారు. భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించే దిశగా శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలో రహదారి భద్రతను మెరుగుపర్చేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు

# ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయండి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి.




చేర్యాల,ఏప్రిల్23(
సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో చేర్యాల ప్రాంత సిఐటియు,సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతనలో జరగగా సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పాల్గొని సభలో వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను,8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించుకున్న రోజే ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ప్రపంచ చరిత్ర ఒక గొప్ప పోరాటఘట్టమని,ఈ పోరాటాన్నీ స్మరించుకుంటూ ఊరూరా అన్ని వాడలలో కార్మికులంతా ఏకమై మే 1న ఈ పోరాటంలో నేలకొరిగిన అమరవీరులను స్మరించుకుంటూ వీరికి ఘనంగా నివాళులర్పిస్తూ ఉత్సవాలు నిర్వహించాలని,మేడే ఉత్సవాలు జిల్లాలోని అన్ని గ్రామాలలో,ప్రాంతాలలో,వాడలల్లో మేడే ఉత్సవాలు నేటితరం కార్మికలలో,కర్షకులలో నాటి పోరాట స్ఫూర్తిని రగిలించే విధంగా జరుపుకోవాలని,కార్మిక లోకాన్ని బానిసలుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా 140 వ మేడే ఘనంగా నిర్వహించాలని,కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వెనక్కి నెట్టే విధంగా ప్రతి కార్మికుడు పార్టీలకతీతంగా మేడే ఉత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో,బద్దిపడగ కృష్ణారెడ్డి,ఆలేటి యాదగిరి,అత్తిని శారద,దాసరి ప్రశాంత్,చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్,చేర్యాల సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు,చేర్యాల రూరల్ మండల కార్యదర్శులు బండ కింది అరుణ్ కుమార్,కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్,మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ,దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు,సిఐటియు జిల్లా నాయకురాలు ఇప్పకాయల శోభ,టౌన్ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి,ఆముదాల నర్సిరెడ్డి,ముస్త్యాల ప్రభాకర్,ఎర్ర బోస్ అశోక్,బొంగోని భాస్కర్,ఆముదాల రంజిత్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు మోకు ఇంద్రం,రేపాక కుమార్,ఎండి కరీం,సూర్ణ తిరుపతి,మోకు దేవేందర్ రెడ్డి,బక్కెల్లి బాలకిషన్,బుడిగం వరలక్ష్మి ,నూర్ బి,నంగి మైసయ్య,తుప్పతిరాజు,పొన్నమైనా సిద్ధులు,డప్పు కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా గుడిమల్కాపూర్‌లో ఘనంగా స్మరణ కార్యక్రమం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 22:-
హైదరాబాద్: ప్రజా సేవకు ప్రతీకగా నిలిచిన పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని గుడిమల్కాపూర్ పూల మార్కెట్ పరిసరాల్లో ఉన్న ఆయన విగ్రహం వద్ద స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. సామ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్. రంగారెడ్డి, సామ సురేందర్ రెడ్డి, కందాడ మధుసూదన్ రెడ్డి, ఏ. గణేష్ రెడ్డి, కె. రవీందర్ గౌడ్, కృష్ణ గౌడ్, కె. పాండు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఇంద్రారెడ్డి జీవిత విశేషాలను స్మరించుకుంటూ ఆయన ప్రజల కోసం చేసిన కృషి, రాజకీయ జీవితంలో చూపిన నిబద్ధతను గుర్తు చేశారు. నాయకులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం ఇంద్రారెడ్డి చేపట్టిన కార్యక్రమాలు నేటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆయన ఆలోచనలు, విలువలను ఆచరిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం అంతటా "ఇంద్రన్న అమర్ హై" నినాదాలతో ప్రాంతం నినదించింది. స్థానిక ప్రజలు, అభిమానులు కూడా భారీగా హాజరై తమ ప్రియ నాయకుడికి నివాళులు అర్పించారు

# శ్రీ శ్రీ శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి చండికాంభ మాత వార్షికోత్సవాలకు ఆలయం ముస్తాబు







## -రెండు రోజుల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఝరాసంగం ఏప్రిల్ 22
శ్రీ శ్రీ శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి చండికాంభ మాత జయంతి ఉత్సవాలు సందర్భంగా వార్షికోత్సవాలకు ఆలయం ముస్తాబు ఝరాసంగం మండల పరిధి లోని ఈదుల పల్లి గ్రామ శివారు లోని శ్రీ శ్రీ శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి ఆలయం ముస్తాబైంది. ఈనెల 25 వ తేదీ నుంచి రెండు రోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల అలంకరణలతో, విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. 25 వ తేదీ శనివారం గణపతి పూజ, దీపారాధనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 26వ తేదీ శ్రీ రేవన సిద్దేశ్వర స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకునే కార్యక్రమం జరుగుతుంది. అదే రోజు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు.
రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొననుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త మాతృశ్రీ మఠం శివలీలమ్మ కోరారు.

# ఇండియన్ మర్చంట్ నేవీకి ఎంపికైన రామ్ చరణ్



పుల్కల్, ఏప్రిల్ 22
ఇండియన్ మర్చంట్ నేవీకి పుల్కల్ మండల కేంద్రానికి చెందిన యువకుడు లస్కరి రామ్ చరణ్ ఎంపికయ్యాడు. రుక్మాపూర్ చొప్పదండి మండల్ కరీంనగర్ జిల్లాలో ఐదవ తరగతి నుంచి టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ సైనిక్ స్కూల్ పాఠశాలలో ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య నభ్యసించిన రామ్ చరణ్ ఇండియన్ మర్చంట్ నెవి ఉద్యోగం కోసం పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాడు. ఇంటర్వ్యూ, మెడికల్ టెస్టులు పూర్తయ్యాయి. వచ్చే నెల మే 3 వ తేదీన జైపూర్ రాజస్థాన్ లోని ఇండియన్ మర్చంట్ నేవీ ట్రైనింగ్ సెంటర్ కు సర్టిఫికెట్ వెరిఫికేషన్, కౌన్సెలింగ్ కు వెళ్ళనున్నాడని రామ్ చరణ్ తల్లిదండ్రులు ఆంజనేయులు,శాంతకుమారి తెలిపారు. మా కుమారుడు రామ్ చరణ్ ఇండియన్ మర్చంట్ నేవి కి ఎంపిక కావడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు. పుల్కల్ మండలానికి చెందిన రామ్ చరణ్ ఇండియన్ మర్చంట్ నేవీకి ఎంపిక కావడం పట్ల సైనిక్ స్కూల్ పాఠశాల డైరెక్టర్ కల్నల్ రాజ్ దత్త, ప్రిన్సిపాల్ లింగయ్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. ఐఎంఎన్ సి టి సి కి ఎంపిక కావడంతో మండల కేంద్రంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# భారత మాతను కాపాడుకోవాలంటే మోడీ నాయకత్వం అవసరం

### తోలుపునూరి రమేష్ గౌడ్ మహంకాళి, సికింద్రాబాద్ జిల్లా బిజెపి ఓ.బి.సి మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) హైదరాబాద్
కాంగ్రెస్ నేత మల్లికార్జున్ కార్గే మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ టెర్రరిస్ట్ అని అవమానించారు ఇది బిజెపి కి ఓ.బీ.సీ సమాజానికి, దేశ భద్రతను బలోపేతం చేస్తూ మంచి పాలనలో ముందుకు తీసుకెళుతున్న మహా మనిషికి అసహ్యకరమైన అవమానం ఈ కార్గే మతి భ్రమలో పడి, ఎండాకాలంలో వడదెబ్బ తాకినట్టు మూర్ఖమైన మాటలు చెబుతున్నారు. ముందుగా ఆయనను డాక్టర్ వద్దకు చూపించండి ఇలాంటి అగౌరవకరమైన వ్యాఖ్యలు చేస్తున్నాడు ఇంకా ఈ అధ్యక్షుడు ఉంటే, మీ కాంగ్రెస్ పార్టీ బురదలో కలిసిపోయి బూశాశ్వతం కావాల్సిందే. మీ పార్టీకి ఇలాంటి అర్హత లేరు అతను అధ్యక్షుడు ఉండటం వల్లే మీరు ఎప్పటికీ అధికారం చూడరు కార్గే లాంటి నేతల వల్లే కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నవ్వుకట్టుకుంటోంది, ఓ.బి.సి లు మీ పార్టీని వదిలరు వెంటనే ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి లేదా పబ్లిక్‌లో క్షమాపణ చెప్పాలి. భారతదేశంలో అందరికీ
మోడీ దేశ భద్రతను బలోపేతం చేశారు.
గీతా మార్గంలో నడిచే మేము ఒక్కసారి అది పక్కపెట్టితే, ఒక్కడు కూడా బయటకు రారు మేము రాముని బాటలో నడుస్తున్నాం మీరు రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారు.
ఓ.బి.సి మోర్చా సోషల్ మీడియా కన్వీనర్‌గా, తోలుపునూరి రమేష్ గౌడ్ చెబుతున్నాను: మీ అగౌరవ వ్యాఖ్యలకు ఓ.బి.సి సమాజం మౌనంగా ఉండదు. ఇలాంటి రక్తం ఉడికే మాటలు మళ్లీ అనకండి
మీ పార్టీ ఇప్పటికే పతనం అయింది.




భారత మాతను కాపాడుకోవాలంటే
మోడీ నాయకత్వం అవసరం
కాంగ్రెస్ అవమానాలు ఆపాలి ఇలాంటి వాక్యాలు చేస్తే, కాంగ్రెస్ పాతాళానికి పోవాల్సిందే ఇంకా 50 ఏళ్లు కూడా పరిపాలన రాదు.




# డి.ఆర్.ఎస్. సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్లకు సత్కారం

హైదరాబాద్, ఏప్రిల్ 22: విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించాలని డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్ ప్రేరేపించారు. హైదరాబాద్ నగర శివార్లలోని గుండ్ల పోచంపల్లి లో డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ క్యాంపస్ లో బుధవారం డి.ఆర్.ఎస్ సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్ల అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా డి.ఆర్.ఎస్ సీబీఎస్ఈ 10వ తరగతి టాపర్ల అసాధారణమైన 98.4% మార్కులతో స్కూల్ టాపర్‌గామారియు సబ్జెక్టు టాపర్ గా నిలిచిన బి. జతిన్ రెడ్డి, 97.6% మార్కులను సాధించిన రెండవ టాపర్ నైనికా ఎస్, 95.4% మార్కులతో సంయుక్తంగా మూడవ టాపర్ స్థానాన్ని సాధించిన కె. హిమానీష్ మరియు కెల్వినా టి, గణితశాస్త్రంలో 95 మార్కులతో సబ్జెక్ట్ టాపర్‌గా నిలిచినా అక్షాంత్ కె, ఐటీలో వందకు వంద మార్కులు సాధించిన బి. వెంకట కృష్ణ, ఎ. దీత్య రెడ్డి లను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను వారి అద్భుతమైన విజయానికి అభినందించి, భవిష్యత్తులో వారి విద్యాభ్యాసంలో మరింత కష్టపడి పనిచేయాలని ప్రోత్సహించారు. విద్య తోపాటు స్కిల్ మరియు సెల్ఫ్ డెవలప్మెంట్ నేర్చుకొని దేశానికి బాధ్యతాయుతమైన, ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగడానికి కృషి చేయాలని ఆయన సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ సీబీఎస్ఈ కో ఆర్డినేటర్ మేరీ తనూజ, హెచ్.ఓ.డి బోర్డింగ్ రాజేందర్ ప్రసాద్, టీచర్స్ లు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం -సర్పంచ్ మునగపాటి నవీన్

### రెండో వార్డ్ లో నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి మహేశ్వరం
మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో 2వ వార్డు కాకి జంగయ్య ఇంటి నుంచి బహదూర్గూడెం సుధాకర్ ఇంటి వరకు 20.00 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి ప్రారంబించరు,. తదనంతరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్డు పనులు, డ్రైనేజీ పనులను విడతల వారీగా పూర్తి చేస్తున్నామని,అధెవిధముగా గ్రామములో వేసవి కాలములో ఎక్కడ కూడా త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కాకుండా చర్యలు తీసుకొని ప్రతి వార్డులో నూతన మోటార్ పంప్ సెట్స్ బిగించడము జరిగిందని తెలుపుతూ ,గ్రామములోని ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా తగిన మౌలిక వసతులు కల్పిస్తానని తెలిపినారు. అధెవిధముగా స్థానిక శాసన సభ్యురాలు మాజీ రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు సబితా ఇంద్ర రెడ్డి, సహకారముతో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ది పరుచుటకు చర్యలు తీసుకుంటానని తెలిపినారు .ఇట్టి కార్యక్రమంలో.. సర్పంచ్ మునగపాటి నవీన్ ఉప సర్పంచ్ జోరల



రమేష్, కరొళ్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్,స్వర్ణ గంటి ఆనందం, పోతర్ల సుదర్శన్ యాదవ్, ఎం ఏ .సమీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జావిద్ అల్లే బిక్షపతి పిఎసిఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య కడేమోని ప్రభాకర్ వార్డు సభ్యులు టింగిరికారి బేబీ,పోల్కం సునీత,ఆవుల కాడికి కిష్టమ్మ,స్వర్ణ గంటి సంజీవ,ఆజం,కాడెమోని స్వాతి , శాలిని, సన్నీ కాకి పరమేష్, దిదేల శ్రీశైలం, ఆకుల వీధి బాబు,సున్నం స్వప్న ,రూపేష్, రేవెల్ల చంద్రమౌళి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్, ఆశన్న గారి బాలయ్య, పోల్కం కిష్టయ్య,మీదింటి యాదగిరి,దుడ్డు కృష్ణ, జెల్ల బిక్షపతి, పోల్కం మహేందర్,ఆవుల కాడి శ్రీశైలం,సున్నం కృష్ణ, తెల్జీరి లక్ష్మయ్య, మిద్దింటి సురేష్, తెల్జిరి శ్రీశైలం,కాకి నాగేష్, ఏపూరి యాదయ్య, దయానంద్, గాజుల రాజు, మహేష్ బాబు, జొరల శ్రీశైలం,కటికల శంకర్,ఆవుల కాడి మహేందర్,ఆకుల నరేష్,రోహిత్ గౌడ్,రాఘవేందర్ చారి,మోతే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# మహేశ్వరంలో ఘనంగా మాజీ హోంశాఖ మంత్రి పట్లోళ్ల ఇంద్ర రెడ్డి వర్ధంతి



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి మహేశ్వరం
బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిల అలుపెరుగని కార్యదీక్షపరుడు ఎప్పటికీ మర్చిపోలేని మహానీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంశాఖ మంత్రులు స్వర్గీయ పట్లోళ్ల,ఇంద్రా రెడ్డి,వర్ధంతి సందర్భంగా మహేశ్వరం లో బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో, పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు అందరూ కలిసి నివాళులర్పించరు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జోరల రమేష్, కరొళ్ల చంద్రయ్య ముదిరాజ, పోతర్ల అంబయ్య యాదవ్, స్వర్ణ గంటి ఆనందం, ఏం ఏ సమీర్ పిఏసిఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య,కాడమోని ప్రభాకర్, వార్డ్ సభ్యులు స్వర్ణగంటి సంజీవ వి ఆర్ బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్, సున్నం కృష్ణ, ఆవుల కాడి శ్రీశైలం, దుడ్డు కృష్ణ,పోల్కం కృష్ణయ్య, మీదింటి సురేష్, కావలి చంద్రయ్య, కటికల పరమేష్,దయానంద్, తేల్జెరి శ్రీశైలం,కాకి నాగేష్, కటికల శంకర్,తెల్జీరి లక్ష్మయ్య,గాజుల రాజు, వద్ది శీను,పి చంద్రయ్య రేవెల్ల రాజలింగం,టింగిరికారి రవి, పాల్గొన్నారు,

# మహేశ్వరం టీఎన్జీఓల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగ ఎన్నిక

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి మహేశ్వరం
టి ఎన్ జి ఓ ఎస్ మహేశ్వరం తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం మహేశ్వరం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించగా, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టి ఎన్ జి ఓ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, ప్రధాన కార్యదర్శి ముజీబ్,ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి పి. ఈశ్వర్ ఆధ్వర్యంలో, జిల్లా హడ్ హాక్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, రంగయ్య, యశ్వంత్‌ల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా టీ . శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏం డి . గౌస్, కోశాధికారిగా అమృత వర్షిణి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం డి . జావిద్, పి. రాజు, నవీన్, జాయింట్ సెక్రటరీలుగా అఫ్సీమా బేగం, నరేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీరామ్, సుధాకర్, పబ్లిసిటీ సెక్రటరీగా పరమేష్, ఈసీ సభ్యులుగా పద్మ, కవితలను ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు రాజు, ఓం ప్రకాష్‌తో పాటు పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



